క్లుప్తంగా

ఉచితంగా దుస్తులు పంపిణీ

కాశినాయన : మండలంలోని వరికుంట్ల ఎస్టీ కాలనీ వాసులకు మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో కాలనీలోని బాలికలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకుని వేతెలపు స్వాతి, శిరీషల సహకారంతో కాలనీలోని బాలికలకు నూతన దుస్తులు పంపిణీ చేశామన్నారు. కొన్ని సంవత్సరాలుగా వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఈ కాలనీవాసులకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కాలనీవాసులు వివేకానంద ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామతులసి, చిన్నపురెడ్డి, ప్రసన్నరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఓ ఆధ్వర్యంలో నిరసన

ప్రొద్దుటూరు : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద రాయలసీమ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఆర్ఎస్ఓ) ఆధ్వర్యంలో కృష్ణా జలాల పునఃపంపిణీపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పు అమలైతే రాయలసీమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. తెలంగాణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు లింగమయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజలాలపై సీపీఐ ఆటో ప్రచారజాత

పోరుమామిళ్ల : కృష్ణా జలాల పునః పంపిణీని వ్యతిరేకిస్తూ బుధవారం కడపలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సు నేపథ్యంలో మంగళవారం పోరుమామిళ్లలో సీపీఐ ఆధ్వర్యంలో ఆటో ప్రచారజాత నిర్వహించారు. కృష్ణాజలాలను పునః పంపిణీ చేయడం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయడమేనని ఆ పార్టీ నాయకులు వీరశేఖర్, మస్తాన్‌లు పేర్కొన్నారు. కృష్ణాజలాలు గతంలో చేసిన పంపిణీని యథాతథంగా కొనసాగించాలన్నారు. ప్రచార జాతాలో పార్టీ నాయకులు రవి, రమణ, కేశవ, చెన్నయ్య, రవీంద్ర, గురప్ప పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు చెల్లించండి

పోరుమామిళ్ల : ఇంటర్‌మీడియట్ ఫెయిలైన విద్యార్థులు 2024 మార్చిలో నిర్వహించే పరీక్షలకు ఫీజు చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించి ఫీజు చెల్లించాలని కోరారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయ సభాభవనంలో మంగళవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ హైమావతి, మెప్మా ఏపీఎం కెజియా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కలసపాడు : వరిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి జాకీర్ షరీఫ్ తెలిపారు. మంగళవారం మండలంలోని మహానందిపల్లె గ్రామంలో సాగు చేసిన వరి పంటను ఆయన పరిశీలించారు. సుడిదోమ ఉధృతి ఎక్కువగా ఉందని రైతులకు తెలిపారు. వర్షాకాలంలో సెప్టెంబర్ నుండి నవంబర్ వరకు సుడిదోమ ఎక్కువగా ఆశిస్తుందని, పిల్ల, పెద్ద దోమలు నీటి పైభాగంలో దుబ్బుల మొదళ్ళ వద్ద ఉండి రసం పీల్చడం వలన పైరు లేతపసుపు వర్ణంలోకి మారుతుందన్నారు.

ఉన్నత విలువలతో చదువుకోవాలి



మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి

చాపాడు : ఇంటర్మీడియట్ చదువులు ముగించుకుని ఇంజనీరింగ్ చదువుల కోసం అడుగు పెట్టే విద్యార్థులందరూ ఉన్నత విలువలతో చదువుకోవాలని కరస్పాండెంటు వి.జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ)కళాశాలలో మంగళవారం పరిచయ్ – 2023 పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ డా.జి. శ్రీనివాసులరెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్కీ డిప్‌లో విజేతల ఎంపిక

మైదుకూరు : మైదుకూరు ఆర్టీసీ డిపో బస్సుల్లో ప్రయాణించే వారి కోసం ఏర్పాటు చేసిన లక్కీ డిప్ గిఫ్ట్ స్కీంలో మంగళవారం విజేతలను ఎంపిక చేశారు. అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు మైదుకూరు – గిద్దలూరు, కడప – పోరుమామిళ్ల రూట్లలో ప్రయాణించిన వారి టికెట్ల ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సమక్షంలో తీసిన డ్రాలో మైదుకూరు – గిద్దలూరు రూట్‌లో మొదటి బహుమతి శ్రీదేవి, రెండో బహుమతి మహాలక్ష్మి, మూడో బహుమతి నవీన్ గెలుచుకున్నారు. కడప – పోరుమామిళ్ల రూట్‌లో మొదటి బహుమతి హర్షిని, రెండో బహుమతి నారాయణ, మూడో బహుమతి రేణుక గెలుచుకున్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఎస్టీఐ మంజుల, జనరల్ యూడీసీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జగజ్జనని.. వరప్రదాయిని


ప్రొద్దుటూరు రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవి

'జగజ్జనని.. వరప్రదాయిని' అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజున మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. ప్రొద్దుటూరు క్లస్టర్ పరిధిలోని ప్రొద్దుటూరు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో అమ్మవారిని ప్రత్యేక అలంకారాలలో కొలువుదీర్చారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. – సాక్షి, నెట్‌వర్క్


ప్రొద్దుటూరు కల్చరల్ : ముక్తిరామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవి


మైదుకూరు : అమ్మవారిశాలలో శ్రీ పార్వతీదేవి అలంకరణ


బద్వేలు అర్బన్ : అమ్మవారిశాలలో దుర్గాదేవి అలంకారంలో


పోరుమామిళ్ల : అన్నపూర్ణాదేవి అలంకారం


ప్రొద్దుటూరు కల్చరల్ : చెన్నకేశవ స్వామి ఆలయంలో ధైర్యలక్ష్మీదేవి


ప్రొద్దుటూరు కల్చరల్ : గౌరమ్మ కట్టలో మంగళగౌరి


బ్రహ్మంగారిమఠం: శ్రీఈశ్వరీదేవి మఠంలో గాయత్రిదేవిగా అమ్మవారు


బ్రహ్మంగారిమఠం: అమ్మవారిశాలలో శారదాదేవి అలంకారం


బద్వేలు అర్బన్ : రాజరాజేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు


బద్వేలు అర్బన్ : శ్రీకృష్ణావతారం అలంకారంలో స్వామివారు


దువ్వూరు: పార్వతీదేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి


పోరుమామిళ్ల: గురువాయూరప్ప అలంకారం


మైదుకూరు అమ్మవారి శాలలో అమ్మవారిని దర్శించుకుంటున్న శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

● పూజవస్త్రాల అందజేత



శ్రీవీరబ్రహ్మేంద్రస్వామిమఠంలో పూర్వపు మఠాధిపతి శ్రీవీరభోగవసంతవెంకటేశ్వరస్వామి కుమారుడు వెంకటాద్రిస్వామి, ఉమాదేవి దంపతులు.. శ్రీ ఈశ్వరీదేవిమఠం మఠాధిపతి శ్రీవీరశివకుమారస్వామి, రాజేశ్వరి దంపతులకు పూజవస్త్రాలు ఇచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా మఠం సంప్రదాయం ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించారు. – బ్రహ్మంగారిమఠం

● బందోబస్తు పరిశీలన



ప్రొద్దుటూరులోని పలు ఆలయాల వద్ద నిర్వహిస్తున్న పోలీసు బందోబస్తును ఏఎస్పీ ప్రేరణా కుమార్ మంగళవారం పరిశీలించారు. అమ్మవారిశాల, శివాలయం, రతనాల వెంకటేశ్వరస్వామి, రాజరాజేశ్వరి ఆలయం, చౌడేశ్వరి ఆలయాలను సందర్శించి కమిటీ సభ్యులతో మాట్లాడారు. ప్రజల భద్రతపై వారికి సూచనలు చేశారు. ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ఏర్పాట్లను ఏఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాజారెడ్డి, ఇబ్రహీం, నారాయణయాదవ్, యుగంధర్, రమణారెడ్డి పాల్గొన్నారు. – ప్రొద్దుటూరు క్రైం

ఉపాధ్యాయుల బిల్లులు ఆమోదించాలి


ఎస్టీఓతో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ నాయకులు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు ఉప ఖజానాశాఖాధికారి పరిధిలోని ప్రొద్దుటూరు మున్సిపాలిటీ, ప్రొద్దుటూరు, రాజుపాళెం, చాపాడు, దువ్వూరు మండలాల పరిధిలోని ఉపాధ్యాయుల వేతనాల బిల్లులను వెంటనే ఆమోదించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఉప ఖజానాశాఖాధికారి తిరుపతి స్వామిని ఆయన కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాత్కాలిక పదోన్నతుల కింద ఉన్నత పాఠశాలలో పని చేసిన సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు రూ.2,500 అలెవెన్స్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. ఇటీవల బదిలీ పొందిన టీచర్ల వేతన బిల్లులను, మెడికల్ బిల్లులను జాప్యం లేకుండా ఆమోదించాలని తెలిపారు. పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులతో చర్చించి వారి ఆదేశాల మేరకు బిల్లులను ఆమోదిస్తామని ఎస్టీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, కుళ్లాయిరెడ్డి, జిల్లా కార్యదర్శి మునివర్ధన్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లు అప్సర్ పాషా, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అందాలంటే మళ్లీ జగనన్నే రావాలి


మాట్లాడుతున్న శెట్టిపల్లె నాగిరెడ్డి

దువ్వూరు : సంక్షేమం, అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కావాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సీవీసీ కల్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో పథకాలు పొందాలంటే రాజకీయ సిఫారసులు ఉన్నవారికే దక్కేవని, జగనన్న ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదన్నారు. నవంబర్ 1 నుంచి పల్లె నిద్ర కార్యక్రమం ప్రారంభమవుతుందని, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి జగనన్న అమలు చేసిన పథకాలను వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సచివాలయాల కన్వీనర్ శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

బైక్ సైలెన్సర్ల తొలగింపు

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలో అధిక శబ్దంతో కూడిన సైలెన్సర్లతో తిరుగుతున్న పలువురు యువకులకు పోలీసులు జరిమానా విధించారు. మంగళవారం పట్టణంలో సైలెన్సర్లను బిగించి బైకులు నడిపే వారిపై సీఐలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సైలెన్సర్లను మార్చిన వారిని గుర్తించి వారి బైక్‌లను ట్రాఫిక్ స్టేషన్‌కు తరలించారు. సైలెన్సర్లను తొలగించి వాటి స్థానంలో కంపెనీ సైలెన్సర్లను అమర్చారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నడుచుకునే వారిపై చర్యలు తీసుకుంటామని సీఐలు హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్‌లో సీఐలు రాజారెడ్డి, ఇబ్రహీం, నారాయణయాదవ్, రమణారెడ్డి, యుగంధర్, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తికి విద్య అవసరం

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ


జగనన్న విద్యాకానుక కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కాశినాయన : ప్రతి వ్యక్తికి విద్య ఎంతో అవసరమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వరికుంట్ల గోవిందరెడ్డినగర్ ఎస్టీకాలనీ, ఆకులనారాయణపల్లె ఎస్టీకాలనీల్లో నూతనంగా పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో కూడా బడులను ఏర్పాటు చేసి బడిఈడు పిల్లలకు విద్యాభ్యాసం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. అమ్మఒడి పథకంతో పాటు విద్యార్థులకు రుచికరమైన భోజనం, యూనిఫాంలు అందిస్తుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ రెండు కాలనీల్లో పాఠశాలలను ప్రారంభించామని ఇక్కడ ప్రభుత్వ ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి విద్యాబోధన అందిస్తామని తెలిపారు. వీరికి అమ్మఒడి, మధ్యాహ్న భోజనంతో పాటు ప్రభుత్వం నుండి రావాల్సిన వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ నిర్మల, ఏఎల్ఎస్ఓ విశ్వనాథరెడ్డి, ఏఎంఓ కేశవరెడ్డి, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్‌లు, విద్యాకమిటీ చైర్మన్‌లు, ఎమ్మార్సీ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి


కృష్ణదేవరాయల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల చెరువు కట్టపై మంగళవారం రాయల సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైష్ణవి పాఠశాల వ్యవస్థాపకులు రామకృష్ణ, కవి, రచయిత బొల్లు రామమోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో సైనిక సంఘం మాజీ అధ్యక్షుడు రాముడు, డాక్టర్ కార్తీక్‌కుమార్, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, ఉపాధ్యాయులు బాలచంద్ర, గాంధీ, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణదేవరాయలు వర్ధంతి

బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని కృష్ణదేవరాయ కాపు, తెలగ బలిజ అన్నదాన సత్రంలో మంగళవారం శ్రీకృష్ణదేవరాయలు 494వ వర్ధంతిని సత్రం సంఘం సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమావేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో సత్రం సంఘం అధ్యక్షుడు గోశెట్టి శ్రీరాములుకోశాధికారి ఆకుల కొండయ్య, ఉప కోశాధికారి శీలం రామ్మోహన్‌రాయల్, కోనేటి సుబ్బరాయుడు, అంబిశెట్టి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయలుకు ఘన నివాళి

ప్రొద్దుటూరు : శ్రీకృష్ణ దేవరాయలు వర్ధంతి సందర్భంగా స్థానిక శివాలయం వీధిలో ఉన్న ఆయన విగ్రహానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, వారధి మధు, గండికోట బాబా, శ్రీనివాసులరెడ్డి, యడవల్లి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బి.కోడూరు : మండలంలోని అంకనగొడుగునూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, అంకనగొడుగునూరు బూత్ కన్వీనర్ కత్తెరపల్లె వెంకటసుబ్బారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంకనగొడుగునూరు గ్రామంలో వెంకటసుబ్బారెడ్డి మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు – నెల్లూరు జాతీయ రహదారిలో బైక్‌పై వెళుతున్న వెంకటసుబ్బారెడ్డిని ఇన్నోవా కారు ఢీకొన్న ఘటనలో మృతిచెందిన వెంకటసుబ్బారెడ్డి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించేవాడన్నారు. ఆయన మృతి మేకవారిపల్లె పంచాయతీ పరిధిలో పార్టీకి తీరని లోటు అని తెలిపారు.

జ్వరాలపై అవగాహన అవసరం


అధికారులకు సూచనలు ఇస్తున్న మలేరియా నివారణ అధికారి హుసేనమ్మ

ప్రొద్దుటూరు క్రైం : డెంగీ జ్వరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా మలేరియా నివారణ అధికారి హుసేనమ్మ తెలిపారు. మండలంలోని దొరసానిపల్లె గ్రామంలో మంగళవారం అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసులు, హెచ్‌ఈఓ శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ బీపీ వరప్రసాద్, సీహెచ్‌ఓ దివ్య, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చౌడూరులో వైద్య శిబిరం

మండలంలోని చౌడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కామనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి హనీఫ్‌బాబా తెలిపారు. చౌడూరు సచివాలయం పరిధిలోని రంగసాయపురం, కాకిరేనిపల్లె గ్రామాల ప్రజలు హాజరు కావాలని ఆయన కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ వైద్య సేవలు


ప్రొద్దుటూరు : మందులను అందిస్తున్న సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి


పోరుమామిళ్ల : అంగన్‌వాడీ పౌష్టికాహార పదార్థాలను పరిశీలిస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని కొత్తపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. కొత్తపల్లె పంచాయతీ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో 400 మంది పేర్లు నమోదు చేసుకోగా 90 శాతం మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని సర్పంచ్ తెలిపారు. 60 రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నజీర్ అహ్మద్, మెప్మా డైరెక్టర్ సురేష్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

● స్థానిక జిన్నా రోడ్డులో ఉన్న ఉర్దూ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఫి, గౌస్ పాల్గొన్నారు.

నేడు టంగుటూరులో..

రాజుపాళెం : టంగుటూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు గ్రామ వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ముడియం గౌతమ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రానున్నారని పేర్కొన్నారు.

ప్రజల వద్దకే వైద్య సేవలు

ప్రొద్దుటూరు క్రైం : జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రభుత్వం ప్రజల వద్దకే మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చిందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక జిన్నారోడ్డులోని మున్సిపల్ ఉర్దూ స్కూల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్ఫాన్‌బాషా, సత్యం, జిలాన్‌బాషా, వైద్యులు కీర్తి, హిమబిందు, మార్టిన్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ జయమ్మ, ఏఎన్ఎం సీ దీప్తి, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు

చాపాడు : ప్రభుత్వం ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ సంపూర్ణ వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. మండలంలోని అన్నవరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి సురేష్‌రెడ్డితో కలసి ఎంపీపీ పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి , ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, తహసీల్దారు యామిని, వైద్యులు రాజేష్‌కుమార్, కావ్యమాధురి, ఆప్తాలమిక్ ఆఫీసర్ తేజ, ఎంపీహెచ్‌ఈఓ రాఘవయ్య, పీహెచ్ఎన్ సుభన్య, ఎఫ్‌పీసీలు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, సర్పంచ్ పీరయ్య, ఎంపీటీసీ సీమోన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, మునీంద్ర, వినయ్‌కుమార్, బొలెరో బాషా, సురేష్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : స్థానిక భావనారాయణనగర్ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాల క్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో వైద్యానికి ప్రాధాన్యత

పోరుమామిళ్ల : రాష్ట్రంలో పేదప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతోందని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. రంగసముద్రం సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యశిబిరాన్ని నాగార్జునరెడ్డితో పాటు ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా రాజశేఖర్ పర్యవేక్షించారు.

అట్లూరు : సోమేశ్వరపురం ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పెసల శ్రీకాంత్‌రెడ్డి, మణ్యం మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ కొత్తపు లోకేశ్వరి, మాజీ సర్పంచ్ మల్లు సుబ్బారెడ్డి, రెడ్డెయ్య, గంగిరెడ్డి, తహసీల్దారు వెంకటరమణమ్మ, ఎంపీడీఓ సుజాతమ్మ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : రేకలకుంట గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కూనపులి రాజానాయుడు, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు కూనపులి సుహాసిని, సర్పంచ్ జ్యోత్స్న, ఉపసర్పంచ్ బసిరెడ్డి, చక్రపాణి, వెంకటేశ్వర్లు, సురేష్, భూతప్పనాయుడు, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, వైద్యాధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సురేష్, వీఆర్‌ఓ జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి


మాట్లాడుతున్న ఏడీఏ నాగరాజు

అట్లూరు : రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల పాటించి పంటలు సాగు చేస్తే తక్కువ కర్చులతో పాటు అధిక దిగుబడి పొందవచ్చని బద్వేలు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు పేర్కొన్నారు. బద్వేలు పట్టణంలోని స్త్రీశక్తి భవణంలో మంగళవారం వాటర్‌షెడ్ రైతుల ప్రయోజనార్థం కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ తరగతులలో మంగళవారం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరించారు. ప్రతి రైతూ పంట నమోదు చేయించుకుంటే పకృతి వైపరీత్యాలతో పంట నష్టం సంభవిస్తే ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. అనంతరం పశువైద్యాధికారి హేమలత మాట్లాడుతూ పాడిరైతులకు అందించే సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టరు సాయిమహేశ్వరి, డాక్టరు మహేష్‌బాబు, టి. స్వామి చైతన్య, బద్వేలు వాటర్‌షెడ్ అధికారి బి.వేణుగోపాల్‌రెడ్డి, వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.